TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సం(ప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 78 | మంగళవారం 05-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# మూసీపునరుజ్జీవానికి సిఎం పాదయాత్ర

**హైదరాబాద్ :** మూసీ పునరుజ్జీవాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందులో భాగంగా మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీన పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ- టు బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడవడంతో పాటు అక్కడి కాలుష్యం గురించి ప్రజలకు సిఎం రేవంత్ వివరించనున్నారు. తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీనదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.



అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీనది హైదరాబాద్‌లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడినల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది.కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని సిఎం అక్కడి ప్రజలకు వివరించనున్నారు. దీనిపై బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టేందుకు, ప్రజలకు వాస్తవ పరిస్థితిని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విడమర్చి చెప్పేందుకు సిఎం సిద్ధమయ్యారు. మూసీ పునరుద్ధరణ తర్వాత మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి నింపి స్వచ్ఛమైన నీటిని నదిలో పారించాలన్న తలంపుతో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నగర్ మేయర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కూడిన బృందాన్ని సియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది.ఈ నెల 8వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. అదే రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాదయాత్ర చేయనున్నారు. కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని సిఎం ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ వైటిడిఏ, జిల్లా అధికారులతో

మిగతా 2లో

# క్రీడాకారులకు శుభవార్త

## స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ పెంచిన చంద్రబాబు



అమరావతి -నూతన క్రీడా పాలసీపై సమీక్ష సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు క్రీడాకారులకు తీపి కబురు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ పెంచుతున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. అంతేకాకుండా, శాప్ లో గ్రేడ్-3 కోచ్ ల నియామకాల్లో ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న

మిగతా 2లో

## వాళ్లపై భారం పడకుండా

# ఆదాయం పెంచండి



## -డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్:** ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపుపై దృష్టి సారించండిజాయింట్ వెంచర్స్ లో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచండి రిసోర్స్ మొబైల్ జేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాల పై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు.జాయింట్ వెంచర్స్ లో విలువైన ఆస్తులు ఉన్నాయి%ొ% ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని

మిగతా 2లో

# మాతా శిశు కేంద్రంలో పిల్లలు తారుమారు






## నిర్లక్ష్యంలో నెంబర్ వన్

## జగిత్యాల మాత శిశు ఆరోగ్య కేంద్రం

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 04 :** స్థానిక జగిత్యాల జిల్లాలో గల మాతా శిశు కేంద్రంలో సిబ్బంది, డాక్టర్లు మరో మారు నిర్లక్ష్యం కనబరిచారు. సారంగాపూర్ మండలానికి చెందిన మంగళ వాస్తవ్య రాలైన ప్రసన్న కొద్దిరోజుల క్రితం మగ శిశువుకు జన్మ నివ్వగా కొన్ని వైద్య పరీక్షలపై ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లే క్రమంలో మాతాశికేంద్రకు సంబంధించిన సిబ్బంది ఆ మగ శిశువుకు సంబంధించిన తండ్రికి ఫోన్ చేసి ద్వారా సంప్రదించి మీ చేతిలో ఉన్నది మీ మీ శిశువు కాదు అని తెలియజేయగా బాబు పై ఉన్న టాగ్ ని నిశితంగా పరిశీలించి చూడగా చేతిలో ఉన్న బాబు తమ శిశు వు కాకపోవడంతో ఆశ్చర్యానికి గురైన శిశువు తండ్రి ఆస్పత్రి వెళ్లి సిబ్బందిని నిలదీయగా శిశు పై వేసి ఉన్న టాగును చూసుకోవడంలో పొరపాటు జరిగిందని తెలిపారు. ఇదిలా ఉంటే రోజువారి డ్యూటీలో కొనసాగే డాక్టర్లు, సిబ్బంది శిశువులపై ఉండే ట్యాగులను చూసుకోకుండా ఎలా ఇతర తల్లిదండ్రులకు అప్పచెప్పుతారని, ఇందులో మర్మమేమి టో, ఉంటాయని శిశువు తండ్రి అనుమానం వ్యక్తం చేశాడు. శిశువులు తారుమారు కావడం ఇదే మొదటిసారి కాదని పలుమార్లు జరిగినప్పటికీ సంబంధిత డ్యూటీ డాక్టర్లపై, సిబ్బందిపై సూపరిండెంట్ క్రమశిక్షణ రాహిత్య చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. తప్పు చేసిన వారిని వెనుక వేసుకుని రావడం వారిని ప్రోత్సహించినట్లే అవుతుందని విద్యావంతులు, విషయం తెలిసిన ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**బాలింత చావులపై నిర్లక్ష్యం....**

గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న మాతా శిశు కేంద్రంలో కొద్ది కాలం వ్యవధిలోనే ఎనిమిది మంది బాలింత చావులు జరగడంతో జగిత్యాల జిల్లా అట్టుడికి పోయింది. విషయం తెలిసిన బిజెపి నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి బాలింత చావులను అరికట్టాలని ధర్నాలు రాస్తారోకోలు చేయడంతో, కదిలిన జిల్లా యంత్రాంగం విచారణ పేరుతో తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వారి చావుకు వారే కారణం అంటూ దొంగ రిపోర్టు సృష్టించారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు జగిత్యాల జిల్లా కలెక్టర్ స్పందించి మాత శిశు కేంద్రం, సివిల్ ఆస్పత్రి పై ఓ కన్నేసి ఉంచాలని, మరో మారు పై అంశాలు ఇబ్బందులు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని కోరుతున్నారు.

# మూసీపునరుజ్జీవానికి సిఎం పాదయాత్ర

సమీక్ష నిర్వహించి ఆలయ అభివృద్ధి పనులపై సిఎం చర్చిస్తారు. హెలికాప్టర్‌లో సిఎం యాదగిరి గుట్టకు చేరుకుంటారు. ఇందుకోసం ఇప్పటికే చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హెలిప్యాడ్‌ను కూడా సిద్ధం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకున్న 'అనంతరం రోడ్డు మార్గం మీదుగా వలిగొండ మండలం సంగెం గ్రామానికి సిఎం రేవంత్‌రెడ్డి చేరుకొని పాదయాత్ర ప్రారంభిస్తారు. వలిగొండ– టు బీబీనగర్‌ల మధ్య దాదాపు ఆరు కిలోమీటర్ల మేర సిఎం పాదయాత్ర సాగనుంది. భువనగిరి నియోజకవర్గ పరిధిలోని వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్రలో సిఎం పాల్గొంటారు. ఆ తరువాత మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లా కు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్లైన్ ప్రాజెక్ట్ పైలాన్‌ను సిఎం ప్రారంభిస్తారు. అనంతరం పైప్లైన్ పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు.ల

**ధాన్యం కొనుగోళ్లపై రేవంత్ ప్రత్యేక దృష్టి .. ప్రత్యేక అధికారుల నియామకం**

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్‌ను ప్రత్యేక అధికారి గా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

ప్రత్యేకాధికారులు

ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్య,

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్‌వీ కర్ణన్,

నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా. ఏ.శరత్

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు డి.దివ్య,

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలకు రవి,

వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్

**మీ భవిత, మా బాధ్యత విద్యార్థులతో సీఎం రేవంత్ చిట్ చాట్ !**

విద్యార్థులు చదువులో రాణించాలని, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్స్ తగ్గించేందుకు యువత కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు తరలివచ్చి జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్ వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యావ్యవస్థ మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావించారు. డ్రాపౌట్‌లను తగ్గించేందుకు యువజన సంఘాలు చొరవ తీసుకోవాలని.. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడొద్దని కోరారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మవద్దని విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని హితవు చెప్పారు.

# స్థానిక బిసి రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు



**హైదరాబాద్:** రాష్ట్రంలో స్థానిక సం స్థల్లో బిసి రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్(ప్రత్యే క) కమిషన్ ఏర్పాటు చేసింది.ఈ ప్రత్యేక కమిషన్‌కు రిటైర్డ్ ఐఎఎస్ బూసాని వెంకటేశ్వర రావు నేతృత్వం వహించనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పే ర్కొంది. బిసి గురుకుల సొ సైటీ కార్యదర్శి బి.సైదులు ను డెడికేటెడ్ కమిషన్‌కు సెక్రటరీ గా నియమించిం ది.ఈ మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చే స్తూ సోమవారం ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బిసి రిజర్వేషన్ల కల్పన కోసం బిసిల జనాభా లెక్కలు తీ సేందుకు ప్రత్యేక(డెడికేటెడ్) కమిషన్ ఉండాలని హైకో ర్టు స్పష్టం చే సింది. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కా నుంది.ఈ నేపథ్యంలో బి సి రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు త లెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకొని ముందుకు వె ళ్లాలని ఇప్పటికే సిఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సిఎం ఆదేశాల మేరకు సోమవారం రిటైర్డ్ ఐఏఎస్ బూ సాని వెంకటేశ్వర రావు నేతృత్వంలో బిసి రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిషన్ రిజర్వేషన్లపై స మగ్ర అధ్యయనం చేసి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. వెనుకబడిన తరగతుల వెనుకబాటుతనం, సమకాలీన పరిస్థితులపై ఈ కమిషన్ అధ్యయనం చేస్తుంది.ఈ కమిషన్‌కు అవసరమైన సమాచారం, గణాంకాలు సేకరించడం కోసం వివిధ సంస్థలు, వ్యక్తుల నుండి సహాయం తీసుకోవచ్చని తెలిపింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నుండి, ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థల సహకారం తీసుకోవచ్చని పేర్కొంది. కమిషన్ నిపుణులు, పరిశోధకులతో సమావేశాలు నిర్వహించడం ద్వారా వారి సేవలను పొందవచ్చు. కమిషన్‌కు అవసరమైన సిబ్బంది, వారికి చెల్లించే వేతనాలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మార్చిలోపు సర్పంచ్‌లకు బకాయిలు చెల్లిస్తాం



హైదరాబాద్:సర్పంచ్‌లకు మా ర్చిలోపు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ర వాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రా ష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తె లుసు అని, సర్పంచ్‌లు ఓపిక ప ట్టాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చే శారు. సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే నేడు సర్పంచ్‌ల ఆం దోళన అని, సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం బిఆర్‌ఎస్ నాయకులని, నేడు సర్పంచ్‌లకు మద్ధతుగా బిఆర్‌ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరి బిఆర్‌ఎస్ నేత లు రాష్ట్రంలో సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీల ఉచ్చులో సర్పంచ్‌లు పడొద్దని ఆయన తెలిపా రు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభు త్వం గ్యారెంటీ ఇస్తుందని, పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడొద్దని మంత్రి వారికి సూ చించారు. సర్పంచ్‌లకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.కెసిఆర్ సలహాతోనే కిషన్ రెడ్డి బిజెపి అధ్యక్షుడు అయ్యారని కిషన్ రెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోవాలా అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమిటో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్‌ఏ లేదని, తెలంగాణ డిఎన్‌ఏ ఉంటే ఈ రాష్ట్రం కోసం ఏదైనా చేసేవారని ఆయన తెలిపారు. వరద నష్టం నివేదికను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు నివేదిక ఇస్తే పది వేల కోట్ల నష్టానికి కేవలం రూ.400 వందల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత ప్రజలను బిఆర్‌ఎస్ రెచ్చగొడుతుందని ఈ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే శవాల మీద పేలాలు ఏరుకునే పార్టీ బిఆర్‌ఎస్ అని ఆయన విమర్శించారు.ఎవరు కాదన్నా కులగణన ఆగదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కులగణనకు ప్రభుత్వం ముందుకు వెళు తుంటే ఇది ఇష్టం లేని కొన్ని రాజకీయ పార్టీలు కళ్లల్లో కట్టేలు పెట్టేలా అవాంతరాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. భవిష్యత్‌లో ప్రతిపక్షాల ఉనికి ఉండాలంటే కులగణనకు సహకరించాలన్నారు.హైదరాబాద్ శివార్లలో ఫాంహౌస్ కల్చర్, నైట్ కల్చర్ నడుస్తోందని, వాటిపై తాము ఎలాంటి అభ్యంతరం చెప్పడం లేదని మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణలో మద్యపాన నిషేధం కూడా లేదని, కానీ, అదంతా చట్టానికి లోబడే ఉండాలన్నారు. అశ్లీలత, మాదక ద్రవ్యాలు లేకుండా పార్టీలు చేసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. కానీ, పక్కవారి ఫిర్యాదుతో అధికారులు దాడులు చేస్తే దానిని ప్రభు త్వంపై నెట్టడం సరికాదన్నారు. ఉద్యమాలు, నిరసనలపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం లేదని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పునః సమీక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకా మెరుగైన సేవలు ఏం చేయాలే అవే చేస్తామన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి నేతలు తమ ప్రభుత్వానికి సూచనలు చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని తాము వాటిని స్వీకరిస్తామన్నారు.

# బరి తెగించిన కాంగ్రెస్:బండి సంజయ్



తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని నిప్పులు చెరిగారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీ క్యాడర్ పోయిందని, లీడర్లు గోడలు దూకుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. సోమవారం యూఎస్‌లోని "ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ" ఎన్నారైలతో జరిగిన ఆన్‌లైన్ మీట్లో కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బరితెగించి పాలన చేస్తోంది. అస్తవ్యస్త పాలనను కొనసాగిస్తోంది. శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోతున్నాయని, ఆలయాలను ధ్వంసం చేస్తున్నా, హిందూ ధర్మంపై దాడులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పొలిటిక్స్ చేస్తోందని, ఒక సమస్య వస్తే దానిని పరిష్కరించకుండా మరో సమస్యను సృష్టించి కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఆరోపించారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవం, కుల గణన పేరుతో మీడియాలో ప్రచారం చేసుకుంటూ 6 గ్యారంటీలను దాటవేస్తోందన్నారు. సీఎం హామీ ఇస్తే వెంటనే అమలు చేయాల్సింది పోయి అందుకు భిన్నంగా సీఎం ఇస్తున్న హామీలకు, చెబుతున్న మాటలకు విలువ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ కుటుంబ, నియంత, అవినీతి పాలనతో విసిగిపోయి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. జాతీయవాద వ్యతిరేక భావజాలమున్న వాళ్లను, నక్సలైట్ సానుభూతి పరులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని, వీరంతా మన దేశ చరిత్రను, వివేకానందస్వామి, శివాజీ, వీరసావర్కర్ చరిత్రను కనుమరుగు చేయాలనుకునే వాళ్లేనన్నారు. కమ్యూనిజం, నక్సలిజంకు సానుకూలంగా ఉన్నవాళ్లేనని, అలాంటి వాళ్లతో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడంవల్ల ప్రజలకు ఏ సంకేతాలు పంపుతున్నారో అర్థం చేసుకోవాలని కోరారు.ఆలయాల్లో సోషల్ మీడియా కమిటీలను నియమించాలని పీసీసీ అధ్యక్షుడు ప్రభుత్వానికి లేఖ రాశారంటే హిందూ ధర్మంపై ఏ విధమైన దాడి జరుగుతుందో, పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీ అధినేత కేసీఆర్ జనంలోకి వచ్చి ముఖం చూపించలేక ఫాంహౌజ్ కే పరిమితమయ్యారని చెప్పారు. బీఆర్ఎస్ కు క్యాడర్ లేకుండా పోయిందని, లీడర్లున్నా వాళ్లంతా ఎప్పుడు ఏ పార్టీలోకి పోదామా? అని గోడమీద పిల్లిలా ఎదురు చూస్తున్నారన్నారు. క్యాడర్, లీడర్ తోపాటు ప్రజా సమస్యలపై కొట్లాడే దమ్మున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, ఎన్ని కేసులు ఎదురైనా తెగించి కొట్లాడి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలనే కసితో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## వాళ్లపై భారం పడకుండా ఆదాయం పెంచండి

డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. కాలుష్యం సమస్య ఉన్న పరిశ్రమల నిర్వాహకులు తాము నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని సబ్ కమిటీకి విజ్ఞప్తులు చేశారు.పరిశ్రమల యజమానుల విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓ ఆర్ ఆర్ బయట పరిశ్రమలు స్థాపించి ముందుకు వెళ్లేలా సహకరించండి, పరిశ్రమలను ప్రోత్సహించాలని హైదరాబాద్ నగరం లో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను సబ్ కమిటీ సభ్యులు ఆదేశించారు.మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా జరుగుతున్న ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియ పై సబ్ కమిటీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంది. ముందుగా కొంత బాగాన్ని వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరేలా ముందుకు వెళ్లాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ప్లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలతో పాటు ఆర్థిక చేయూత లభిస్తుందని అధికారులకు వివరించారు. సబ్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు మినిట్స్ రూపంలో నమోదు చేయాలని, మరో వారంలో జరిగే సమావేశానికి అధికారులు యాక్షన్ టేకెన్ రిపోర్టుతో సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుందని భట్టి తెలిపారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీసీఎల్ఏ చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హౌసింగ్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## క్రీడాకారులకు శుభవార్త

స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపీ స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే కాన్సెప్టుతో రూపొందించిన పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని అన్ని ఆటలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఆటలను తమ గోల్ గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని%ా% ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని తెలిపారు.రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో కూడిన పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు.విశాఖపట్నంలో 2002లో వాటర్ గేమ్స్ కోసం కేటాయించిన ఎకరా స్థలాన్ని మాజీ సీఎం జగన్ రుషికొండ ప్యాలెస్ కు హెలిప్యాడ్ కోసం తీసుకున్నారని, తిరిగి ఆ స్థలాన్ని శాప్ కు కేటాయించాలని సీఎంను శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు కోరారు. ఎటువంటి జీవో, శాప్ కు సమాచారం లేకుండా శాప్ స్థలంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం జరిగిన క్రీడా సమీక్షలో రవి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా శాఖలో చేపట్టాల్సిన పలు అంశాలను సీఎంకు వివరించారు. విద్యాధరపురంలో 2018లో రూ.60 కోట్ల అంచనాతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టగా, టీడీపీ ప్రభుత్వానికి పేరు వస్తుందన్న అక్కసుతో దాన్ని కూడా గత ప్రభుత్వం రద్దు చేసిందని సీఎంకు వివరించారు. విశాఖలోని స్థలాన్ని శాప్ కు తిరిగి అప్పగించేలా ఆదేశాలివ్వాలని, విద్యాధరపురంలో ఇండోర్ స్టేడయం నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించాలని సీఎంను రవి నాయుడు కోరారు.

## సిఎస్ ఆకస్మిక సెలవు ఆంతర్యం ఏమిటి?



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వ్యవహారశైలి ఐఎఎస్ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆకస్మికంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సిఎస్ మరొకరికి 'ఫుల్ అడిషనల్ చార్జ్'(ఎఫ్ఎసి) ఇవ్వకుండానే అమెరికా వెళ్లడంపై ఆ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఐఎఎస్‌ల కు అధిపతిగా ఉన్న సిఎస్ ఇలా వ్యవహరించడం ఏంటన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వసాధారణంగా సిఎస్ విదేశాలకు వెళ్లినప్పుడు మ రో సీనియర్ ఐఎఎస్ అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించాల్సి ఉంటుంది. అయితే అలాంటిదేమీ లేదని, ఎవరికీ లేని నిబంధనలు ఈ ఉన్నతాధికారికి ఎలా వర్తిస్తాయని ఐఎఎస్‌లు ప్రశ్నిస్తున్నా రు. ఈనెల 7 లేదా 8 తేదీల్లో శాంతి కుమారి తిరిగి రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని, అప్పటివరకు భారీగా ఫైళ్లు పేరుకుపోతాయని, తద్వారా రాష్ట్రానికి సంబంధించిన పాలనవ్యవస్థపై ప్రభావం ప డుతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది.ని బంధనలు అందరికీ ఒకే మాదిరిగా ఉండాలని పలువురు ఐఎఎస్‌లు అభిప్రాయపడుతున్నారు. కిందిస్థాయి ఐఎఎస్‌లు, అధికారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకునే ఉన్నతాధికారే ఇలా నిబంధనలు అతిక్రమిస్తే మిగతా ఐఎఎస్‌ల్లో చులకనభావం నెలకొంటుందని వారు పేర్కొంటున్నారు. ఇదిలావుండగా గత ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ సిఎస్‌గా శాంతి కుమారినే సిఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న పాలనా పరమైన కీలక నిర్ణయాల అమలులో సిఎస్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీనిపై ముఖ్యమంత్రి గుర్రుగా ఉన్నారని కూడా ఐఎఎస్ వర్గాల్లో మరో చర్చ సాగుతోంది.

## కులగణనపై నేడు రాహుల్ మంతనాలు



హైదరాబాద్ : ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నేడు బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో మేధావులతో జరిగే సమావేశం లో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గా ల వారితో ఆయన ముఖాముఖీలో పాల్గొననున్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత నేడు (మంగళవారం) రాష్ట్రానికి రానున్నారు. సాయంత్రం 4.45 గంటలకు వారు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రానికి చేరుకుంటారు. అక్కడ నిర్వహించే సమావేశంలో వారు పాల్గొంటా రు. అక్కడ పార్టీ నేతలు, విద్యావేత్తలతో సమావేశమై కులగణనపై సలహాలు, సూచనలను వారు స్వీకరిస్తారు. ఈ సమావేశానికి దాదాపు 400 మందికి ఆ హ్వానం అందించామని కాంగ్రెస్ వర్గాలు తెలిపా యి. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నది.ఈ నేపథ్యంలో వివిధ వర్గాలతో రాహుల్ భేటీ అవుతున్నారు. అందులో భాగంగా ట్రాన్స్‌జెండర్లతోనూ, మహిళలతోనూ రాహుల్ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలన్న అంశాలపై రాహుల్ వారితో చర్చిస్తారు. అనంతరం రాత్రి 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు. ఇప్పటికే టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశమై రాహుల్ గాంధీ పర్యటనపై చర్చించారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు**

**ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ**

**విద్య వైద్యం వయసు వ్యవసాయం పెన్షన్లు ధరణి భూమి సమస్యలు వంటి అంశాలపై ప్రజల వినతులు**

**ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన ఆదేశాలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ హాస్టల్ పరిశీలనకు ప్రత్యేక సూచనలు**

**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు) నవంబర్ 04 :**కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి అంశాలపై ప్రజలు వినతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్ణిత గడువులో పరిష్కరించాలనీ, ప్రతి వినతిపై వివరణలు రిమార్కుల విభాగంలో పొందు పరచాలని తెలిపారు అందాలు ధాన్య కొనుగోలు కేంద్రాలను పర్య వీక్షిస్తూ తాగునీరు, గాన్నిబ్యాగ్స్, టార్పాలిన్, వేయింగ్ మిషన్ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని మండల అధికారులకు సూచించారు ప్రభుత్వం నడుపుతున్న హాస్టల్ లను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ నెల6న ఉపాధ్యాయ పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు గడువు ముగుస్తున్నదని అర్హులైన వారంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు సిబ్బందులు పాల్గొన్నారు

## ఇంటింటి సమగ్ర సర్వే కై అధికారులకు శిక్షణ



**జగిత్యాల ( మన వెలుగు ) నవంబర్ 04 :**సమగ్ర సర్వేలో భాగంగా సామాజిక,ఆర్థిక ,విద్య, ఉపాధి ,రాజకీయ, కుల సర్వే కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు శిక్షణ ఇచ్చారు.ప్రతి అంశానికి కోడ్ నిర్ధారించినట్లుగా తెలిపారు. ఈ శిక్షణలో జగిత్యాల రూరల్ మరియు అర్బన్ కు సంబం ధించిన ఎనుమరేటర్స్ పాల్గొన్నారు.నవంబర్ 2 వ తేదీ న గ్రామపంచాయతీ సిబ్బందిలో ప్రావీణ్యం ఉన్న వారిని కూడా గుర్తించి శిక్షణ ఇచ్చినట్లుగా తెలిపారు.తదుపరి చేసే సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా జరుపుటకు ఇట్టి శిక్షణలో ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ను ఇవ్వడం జరిగింది.నవంబర్ 6 7 8 తేదీలలో గ్రామం లోని గృహములన్ని సర్వే చేసి స్టిక్కర్ వేస్తారని తెలిపారు. తద్వారా గ్రామంలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి ఎన్ని కుటుం బాలు ఉన్నాయో తెలుస్తాయని,ఒక ఎనిమరేటరుకు దాదాపు 150 గృహాలు సర్వే చేయవలసి ఉంటుందని, సర్వే లోని అంశాలన్నీ గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.మొదటి విభాగంలో కుటుంబ యజమాని మరియు వారి సభ్యుల వివరాలు అన్ని నమోదు చేయాలని,రెండవ విభాగంలో కుటుంబం యొక్క వివరాలు నమోదు చేయాలని,ఇందులో మొత్తం 56 అంశములు అనుబంధంగా మొత్తం 75 విషయాల సేకరణ ఉంటుందని తెలిపారు.గృహానికి వెళ్ళినప్పుడు గృహ యజమాని బాధ్యతాయుతంగా వివరములు అన్ని తెలపాలని వారితో ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ ,ధరణి పాస్ బుక్ ఫోన్ నెంబర్ ఖచ్చితంగా తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ఈ సర్వేలో ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కావద్దని, ఇది కేవలం ఎన్ని గృహాలు ఉన్నాయి అందులో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి ,ఆ కుటుంబంలోని సభ్యుల వివరములు మాత్రమే నమోదు చేయబడతాయని, తెలియ చేస్తూ గ్రామంలో ప్రజల వద్దకు వచ్చే ఎనుమర్రే టర్స్ కు పూర్తి సహకారం అందించాలని సర్వే ప్రత్యేక అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ మరియు అర్బన్ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ర మాదేవి ఎంపీఓలు కందు కూరి రవిబాబు మరియు వాసవి ఈ శిక్షణ కార్యక్రమంలో మార్గదర్శనం చేశారు.

## ప్రజాసమస్యలను అనుగుణంగా పనులు చేయడం లేదు

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 04 :**బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కు నందు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదులకు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ నందు పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ,ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఈ విధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు ,కూకట్ పల్లి నియోజకవర్గం,కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ హాజరు పట్టిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు వినతి



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 04 :**కొత్తకోట మున్సిపల్ అధికారుల,సిబ్బంది..నాలుగు నెలలు బయోమెట్రిక్ హాజరు పట్టిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి 15వ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనుద్దీన్ ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. గత నాలుగు నెలల అనగా జూన్ 2024 నుండి అక్టోబర్ 2024వరకు హాజరు పట్టిక అందించి.. బయోమెట్రిక్ సిస్టం ను బ్లాక్ చేసిన డాటా ఆపరేటర్ ల పై చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తొలగించాలని కోరారు. మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ..సమయపాలన పాటించడం లేదని..చిన్న పనికి సాకులు చూపుతూ సామాన్య ప్రజానీకానికి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని కలెక్టర్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు.కొత్తకోట మున్సిపల్ కార్యాలయ అధికారుల పై..వార్డు ఆఫీసర్ల పై సిబ్బంది.. పై ప్రత్యేక దృష్టి పెట్టి బయోమెట్రిక్ విధానం కొనసాగేలా చర్యలు తీసుకొని..ఆలస్యంగా వచ్చే ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

## సమస్యలను నిర్భయంగా వినిపించుకోవాలి జిల్లా ఎస్పీ డా, జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 04 :** సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసులకు తమ సమస్యలను విన్నపించుకోవచ్చని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదుదారుల స్వీకరించారు ఫిర్యాదుదారులు తమ సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చేపడతామన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన కూకట్ పల్లి**



**కుకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 04 :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ గురు స్వామి 18వ పడి సందర్భంగా ప్రత్యేక పూజలు హరికృష్ణ 18సార్లు క్రమం తప్పకుండా రామకృష్ణ గురు స్వామి చేతుల మీదుగా మాలధారణ చేసి 18వ సారీ మాలధారణ వేసుకొని కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారి యోగేశ్వర శర్మ కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం గర్లి రాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరగగా సన్నిదాన స్వాములు రాహుల్ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి మరియు తీగుల పాండు గురు స్వాముల అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాములు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పారాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

# విద్యార్థులు చదువుతో పాటు కరాటేలో ముందుకు సాగాలి





**ఆత్మ రక్షణకు కరాటేలో మంచి ప్రావీణ్యం సంపాదించాలి**

**కరాటే సీనియర్ మాస్టర్స్ మాజీ మార్కెట్ డైరెక్టర్ పెంటన్న యాదవ్**

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు)నవంబర్ 04 :**కరాటే సీనియర్ మాస్టర్స్ మాజీ మార్కెట్ డైరెక్టర్ పెంటన్న యాదవ్ , మాజి వార్డు సభ్యులు నరేందర్ సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కొత్తకోట ఉమ్మడి మండల పరిధిలోని పాలెం , గోవిందహళ్లి గ్రామాల్లో నిర్వహించిన టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కరాటే బెల్టు టెస్ట్ పోటీలకు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బెల్టు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమ ఆత్మ రక్షణకు కరాటేలో మంచి ప్రావీణ్యం సంపాదించి ఉన్నతంగా ఎదిగి చూపించాలన్నారు. క్రమశిక్షణతో క్రమక్రమంగా జాతీయస్థాయిలో ఎదిగి మరిన్ని బంగారు పథకాలు సాధించి తల్లిదండ్రులకు స్వగ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అలాగే సమాజంలో జరిగే చెడును అడ్డుకునేందుకు శక్తియుక్తులను ఉపయోగిస్తామని మంచికి అండగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. విద్యార్థులు బలం బలహీనతలను పక్కన పెట్టి ఆత్మవిశ్వాసంతో ముందుకు ముందుకు సాగుతూ గెలుపు దిశగా పోరాడాలి అన్నారు. అనంతరం కోతులు. బెల్టు టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు అందజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ , సీనియర్ మాస్టర్స్ , మాజీ మార్కెట్ డైరెక్టర్ పెంటన్న యాదవ్ , మాజి వార్డు సభ్యులు నరేందర్ సాగర్ , వార్డు మెంబర్లు రాములు , హర్షవర్ధన్ రెడ్డి , శ్రీనివాసులు , వెంకటేష్ , చందు, శాంతయ్య , రమేష్ , కొచ్చులు రవి , శివశంకర్ , పరశురాం , నరేష్ నాయుడు , రమేష్ రెడ్డి , సంతోష్ , గౌతమ్ , శివయ్య , అంజి , రాము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విలాసవంతమైన జీవితం కోసం గంజాయి దందా




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 04 :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ చెందిన సయ్యద్ యూసఫ్ పహాడ్( 22) తన తండ్రి మీర్ జైహిద్ అలీ హైదరాబాదులో చేస్తున్న వ్యాపారం చూసుకుంటానని వెళ్లి గంజాయి వ్యాసనానికి అలవాటు పడ్డాడు విలాసాలకు డబ్బులు సరిపోవడంలేదని తనతో ఫజల్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతాడని తెలిసి అతని వద్ద తక్కువ ధరకు గంజాయిని కొని జగిత్యాల మరియు మేడిపల్లి మండల చుట్టుపక్క ప్రాంతాల యువతకు అధిక ధరకు గంజాయి అమ్మేవాడు ఈ క్రమంలో గంజాయి తాగే వారికి అమ్ముదామని తీసుకొస్తున్న తరుణంలో పక్కా సమాచారం మేరకు మేడిపల్లి పిఎన్ఆర్ గార్డెన్స్ వద్ద శ్యామ్ రాజ్ తన సిబ్బంది అనిల్ కుమార్ చంద్రశేఖర్ భగవాన్ లతో కలిసి సయ్యద్ యూసఫ్ స్కూటీలో గల 165 గ్రాముల గంజాయిని స్కూటీ మరియు సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మెట్ పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు కోరుట్ల సీఐ సుధీర్ బాబు మేడిపల్లి మండల భీమారం మండలం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలు మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ మరియు సిబ్బందిని అభినందించారు

## రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 04** భైంసా వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్లు రైతులకు కోత విధిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం కోత విధించవద్దన్నారు. సోమవారం భైంసా మండలంలోని దేగాం, వలేగాం, కుంసరా, ఎగ్గామ్, వానల్పాడ్, పెండ్ పెల్లి గ్రామాల్లో పిఎసిఎస్-డిసిఎంఎస్ ల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కోత విధించవద్దని రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, అక్రమాల నివారణకు విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా, వైద్యం, రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని దశలవారీగా సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. దేగాం గ్రామానికి చెందిన నాయకులు పలు సమస్యలు విన్నవించడంతో సిరాల ప్రాజెక్టు ద్వారా దేగాం రైతంగానికి సాగునీరు అందిస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను,పరిష్కరించేందుకు తనవంతుగా పాటుపడతానన్నారు. కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ ఆమెడ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీమ్రావు, సాంళి రమేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దిగంబర్, సాయినాథ్, ప్రసాద్, చందర్ పటేల్, సాయ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పిఎసిఎస్ సెక్రటరీ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి ( మనవెలుగు ) నవంబర్ 04 :** కూకట్పల్లి124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా,, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్లు సమాజానికి మార్గదర్శకులు

## అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత.



**జగిత్యాల ( మన వెలుగు ) నవంబర్ 04 :**సీనియర్ సిటీజేన్లు సమాజానికి మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత అన్నారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టిన బి.ఎస్.లతను అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ముద్రించిన పిలుపు పుస్తకాలను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విష్వ నాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, బాలయ్య,ఎం.డి.ఎక్బాల్,ఎం.డి.జాఫర్,జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రలల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 04 :**జిల్లాలో ధాన్యాల కొనుగోలు ప్రక్రియను పగడ్బందీగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు మండలంలో ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మల్లాపూర్ రైతుల వినతి



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 04 :**2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 567, జులై 15న మేము పంట రుణ మాఫీకి అర్హులైనామని,కెనరా బ్యాంక్ మొగిలిపేట బ్రాంచ్ లో పంట రుణం పొందామని మరియు పంట రుణ మాఫీ పథకం ప్రకారం ప్రతి సంవత్సరం రుణాలను పునరుద్ధరిం చుకుంటూ వచ్చామని. అయితే, సీఎల్ డబ్ల్యు (పంట రుణమాఫీ) పోర్టల్ లో మా పేర్లు చూపించడం లేదని, డేటా లభించలేదని సూచిస్తోందని.బ్యాంక్ శాఖ మా డేటాను ప్రభుత్వానికి పంపించలేదని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ మా అర్హత ఉందని ధృవీకరించారని,మేము రైతులుగా మా భాధ్యతలు సక్రమంగా నిర్వహించామని, మా నుండి ఏ తప్పు జరగలేదని. ఈ పొరపాటు వల్ల మా హక్కైన పంట రుణ మాఫీ లబ్దిని మేము పొందలేక, మాకు అన్యాయం జరుగుతోందని. ఈ లోపాన్ని సరిచేసే విధంగా బ్యాంక్ శాఖ పై తక్షణ విచారణ చేపట్టాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అర్హులైన రైతులకు వెంటనే రుణ మాఫీ అమలు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మాల్లాపూర్ రైతులు కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారనిపారని రైతులు అన్నారు.

# రైతులకు మద్దతు ధర కల్పించేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) నవంబర్ 04 :** బైంసా మార్కట్ లో పత్తి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సిసిఐ కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా మార్కెట్ యార్డ్ లో సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలోనే రైతంగానికి మద్దతు ధరలు పెరిగాయి అన్నారు.. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని, అధికారులకు సూచించారు.12 తేమ శాతం ఉంటే క్వింటాలుకు 7521 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ మార్కెట్ లో ధర తక్కువ ఉన్న నేపథ్యంలో రైతులకు ధర రావాలన్న ఉద్దేశ్యంతో సిసిఐ కొనుగోళ్లపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ మాట్లాడుతూరైతుల సమస్యల పరిష్కారం కోసం మార్కెట్ కమిటీ పాలక వర్గం పాటు పడుతుందన్నారు. నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, డైరెక్టర్లు, నాయకులు, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.






## మీసేవ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 04 :** సోమవారం హైదరాబాద్ లో మీసేవ యాజమాన్యం ఘనంగా ఆవిర్బవ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ముఖ్య అతిథి దుద్దిల్లా శ్రీధర్ బాబు ఐటీ మినిస్టర్ వచ్చారు. మీసేవ యాజమాన్యంతో మాట్లాడి వారి సమస్యలు చర్చించారు కమిషన్ ల పెంపుకి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీసేవ అధ్యక్షులు డీమ్ ఇడిమ్ సెక్రెటరీ లు అందరు పాల్గొన్నారు

# బాసర అమ్మవారి ఆలయ కోనేరు మరో మూసీనది





## హిందువుల మనోభావాలు దెబ్బతినే పనులు ఆలయ నిర్వహకులు మానుకోవాలి-శివానంద స్వామి

**బాసర / జగిత్యాల ( మన వెలుగు ) నవంబర్ 04 :**యావత్ భక్త ప్రపంచానికి అక్షరాభ్యాసానికి ప్రసిద్ధిగాంచిన బాసర సరస్వతి అమ్మవారి ఆలయ కోనేరు మరో మూసీ నది ఏర్పడిందని శివానంద స్వామి అన్నారు. సోమవారం బాసర అమ్మవారి దర్శనార్థం గతంలో జగన్మాత అభిషే కానికి ఉపయోగించే కోనేటి నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కోనేరు నేడు చెత్తాచెదారంతో ఇమిడి నిర్వీకృతమైందని..ఆలయ నిర్వాకులు పట్టించుకోకపోవడం తోపాటు మమ్మవారి కోనేరు వాస్తు విరుద్ధంగా ఉందని అంటూ అశుద్ధమైన మట్టి వేస్టేజీలతో పూడ్చి వేయడం సరికాదని విమర్శిం చారు. భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఆల యాల్లో కాశ్మీర్ అమ్మవారి దేవాలయం అనంతరం తెలంగాణలో చదువుల సరస్వతిగా అలరాళుతున్న ఏకైక అమ్మవారి దేవస్థానం బాసర సరస్వతిగా పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడేలా హిందూబంధువులు, సంఘాలు మేల్కొని హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా ఆలయ అభివృద్ధిని కొనసాగించి భక్తుల మనోభావాలను కాపాడాలని.. అమ్మ వారి ఆలయ అభివృద్ధికి పునర్ వైభవం తీసుకురావాలని ఆలయ పాలకమండలితోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఈ 5 రకాల సీడ్స్‌ను తరచూ తీసుకోవాలి..



మనకు తినేందుకు అనేక ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో సీడ్స్ కూడా ఒకటి. సీడ్స్‌లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఇవి మనకు పోషణను అందిస్తాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ క్రమంలోనే మనకు 8 రకాల సీడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

అవిసెలు..

అవిసె గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. వాపులు రాకుండా చూస్తాయి. ఈ గింజల్లో లిగ్నన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. మీరు తినే ఆహారంపై కాసిన్ని అవిసె గింజలను రోజూ చల్లుకుని తినడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది. లేదంటే మీరు తాగే పానీయాల్లోనూ ఈ గింజలు లేదా వీటి పొడిని కలిపి తీసుకోవచ్చు. ఇక చియా విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది నీటిని శోషించుకుంటుంది. దీంతో ఈ విత్తనాలు జెల్ లాగా మారుతాయి. ఇవి జీర్ణక్రియను పెంపొందిస్తాయి. చియా విత్తనాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని కూడా మీరు స్మూతీలు, ఓట్ మీల్ వంటి వాటిల్లో కలిపి తీసుకోవచ్చు.

గుమ్మడికాయ విత్తనాలు..

గుమ్మడికాయ విత్తనాల గురించి అందరికీ తెలిసిందే. వీటిల్లో మెగ్నిషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాల పనితీరుకు ఎంతగానో సహాయం చేస్తుంది. వీటి వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. వాపులను తగ్గిస్తాయి. గుమ్మడికాయ విత్తనాలను రోస్ట్ చేసి తింటే ఎంతో రుచిగా ఉంటాయి. వీటిని మీరు సలాడ్స్, సూప్స్‌లో కలిపి తీసుకోవచ్చు. లేదంటే స్నాక్స్‌లా కూడా నేరుగా తినవచ్చు.

పొద్దు తిరుగుడు విత్తనాలు..

పొద్దు తిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. ఈ విత్తనాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. ఈ విత్తనాలను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక నువ్వుల్లో సెసమిన్, సెసమోల్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వాపుల నుంచి రక్షణ లభిస్తుంది. నువ్వుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల నువ్వులను కూడా రోజూ తింటుండాలి.

మెంతులు..

మెంతులను మనం తరచూ వాడుతుంటాం. మెంతులు ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. మెంతులను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. మెంతులను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపునే తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇలా పలు రకాల గింజలను తినడం వల్ల ఎన్నో పోషకాలను పొందవచ్చు.

# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు



**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృదేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలు నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**

పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %ాా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన కృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. కృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన కృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.

**దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )**

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. కృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ కృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ధి కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.

**ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి**

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం కృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.

**సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:**

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని కృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.









**అలంపురం ఆలయాలు**

అలంపురం సమీపంలో కృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో కృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి. ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా**

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో కృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్టించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి ఆనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు.

హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

**శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల**

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో కృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాడని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిధిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

**పుష్కరాల సమయంలో దర్శించుకోదగ్గ ఇతర ఆలయాలు**

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి . పరెవుల ఘాట్ సమీపంలోని శంకర లింగేశ్వర స్వామి ఆలయాలు దర్శించుకోవచ్చు. అలాగే ఆత్మకూరు మండలం నందిమళ్ల ఘాట్ సమీపంలోని శివాలయం, మూలమళ్ల ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, జూరాల ఘాట్ దగ్గర శివాలయాలు. పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకునే వీలుంది. ధరూర్ మండలం పెద్దచింతరేవుల ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, వీపనగండ్ల మండలం పెద్దమరూర్ ఘాట్ ఈశ్వర ఆలయం, జటప్రోలు మదనగోపాల స్వామి, కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం, శ్రీ అగస్తేశ్వర ఆలయాలు కూడా పుష్కరాల సమయంలో దర్శించుకోవచ్చు. అలాగే, అమరగిరి ఘాట్ అమరేశ్వర ఆలయం, పెబ్బేరు మండలం గుమ్మడం ఘాట్ సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, రామ్‌పూర్ ఘాట్ శ్రీరామాలయం, ముంగమందిన్నె ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి, రామాలయాలు. వీపనగండ్ల మండలం చెల్లపాడు ఘాట్ శివాలయం, కొల్లాపూర్ మండలం మంచాలకట్ట, మల్లేశ్వరం ఘాట్ సమీపంలోని శ్రీ రామతీర్థస్వామి ఆలయం, శివాలయం. అచ్చంపేట మండలం పాతాళగంగ పుష్కరఘాట్ దగ్గర్లోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. వీటితో పాటు ధరూర్ మండలం నెట్టెంపాడు శివాలయం, ఉప్పేరు, రేవులపల్లి ఘాట్ సమీపంలోని శివాంజనేయస్వామి ఆలయాలు, గద్వాల మండలం రేకులపల్లి ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, నదీ అగ్రహారం రామావధూత మఠం, బీరెల్లి చెన్నకేశవస్వామి ఆలయాలు, అలంపూర్ మండలం క్యాతూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, గొందిమళ్ల ఘాట్ సమీపంలోని జూంకారేశ్వరీదేవి ఆలయాలు కూడా పుష్కర సమయంలో దర్శించుకునే మహాద్భాగ్యం కలుగుతుంది.

# జన్మనక్షత్ర పాదమును బట్టి శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం



హరిః ఓమ్..
అశ్వని 1వ పాదం
విశ్వం విష్ణు ర్వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః 01
భూతకృత్ భూతభృద్భావో భూతాత్మా భూతభావనః
అశ్వని 2వ పాదం
పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః 02
అవ్యయః పురుష స్సాక్షీ క్షేత్రజ్ఞో క్షర ఏవచ
అశ్వని 3వ పాదం
యోగో యోగవిదాం నేతా ప్రధాన పురుషేశ్వరః 03
నారసింహవపు శ్రీమాన్ కేశవః పురుషోత్తమః
అశ్వని 4వ పాదం
సర్వ శ్శర్వ శ్శివ స్స్థాణుః భూతాది ర్నిధి రవ్యయః 04
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః
భరణి 1వ పాదం
స్వయంభూ శ్శంభు రాదిత్యః పుష్క రాక్షో మహాస్వనః05
అనాదినిదనో ధాతా విధాతా ధాతు రుత్తమః
భరణి 2వ పాదం
అప్రమేయో హృషీకేశః పద్మనాభో మరప్రభుః 06
విశ్వకర్మా మనుస్త్వష్టా స్థవిష్ఠః స్థవి రో ధ్రువః
భరణి 3వ పాదం
అగ్రాహ్య శ్శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః 07
ప్రభూత స్త్రికకుద్ధామ పవిత్రం మంగళం పరమ్
భరణి 4వ పాదం
ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః 08
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః
కృత్తిక 1వ పాదం
ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః 09
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతి రాత్మవాన్
కృత్తిక 2వ పాదం
సురేశ శ్శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః 10
అహ స్సంవత్సరో వ్యాళః ప్రత్యయ స్సర్వదర్శనః
కృత్తిక 3వ పాదం
అజ స్సర్వేశ్వర స్సిద్ధః సిద్ధి స్సర్వాది రచ్యుతః 11
వృషాకపి రమేయాత్మా సర్వయోగ వినిస్సృతః
కృత్తిక 4వ పాదం
వసు ర్వసుమనా స్సత్యః సమాత్మా సమిత స్సమః 12
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః
రోహిణి 1వ పాదం
రుద్రో బహుశిరా బభ్రుః విశ్వయోని శ్శుచిశ్రవాః 13
అమృత శ్శాశ్వతః స్థాణుః వరారోహో మహాతపాః
రోహిణి 2వ పాదం
సర్వగ స్సర్వవిద్భానుః విష్వక్సేనో జనార్దనః 14
వేదో వేదవి దవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః
రోహిణి 3వ పాదం
లోకాధ్యక్ష స్సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః 15
చతురాత్మా చతుర్వ్యూహః చతుర్దంష్ట్ర శ్చతుర్భుజః
రోహిణి 4వ పాదం
భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః 16
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః
మృగశిర 1వ పాదం
ఉపేంద్రో వామనః ప్రాంశుః అమోఘ శ్శుచి రూర్జితః 17
అతీంద్ర స్సంగ్రహ స్సర్గో ధృతాత్మా నియమో యమః
మృగశిర 2వ పాదం
వేద్యో వైద్య స్సదాయోగీ వీరహా మాధవో మధుః 18
అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబ లః
మృగశిర 3వ పాదం
మహాబుద్ధి ర్మహావీర్యో మహాశక్త ర్మహాద్యుతిః 19
అనిర్దేశ్యవపు శ్రీమాన్ అమేయాత్మా మహాద్రిధృత్
మృగశిర 4వ పాదం
మహేష్వాసో మహీభర్తా శ్రీనివాస స్సతాంగతిః 20
అనిరుద్ధ స్సురానందో గోవిందో గోవిదాం పతిః
ఆరుద్ర 1వ పాదం
మరీచి ర్దమనో హంసః సుపర్ణో భుజగోత్తమః 21
హిరణ్యనాభ స్సుతపాః పద్మనాభః ప్రజాపతిః
ఆరుద్ర 2వ పాదం
అమృత్యు స్సర్వదృక్ సింహః
సంధాతా సంధిమాన్ స్థిర ?